నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | అక్టోబర్ 14, 2024 | www.navatelangana.com

గ్రామ గ్రామానికి ఇందిరమ్మ కమిటీ



నవతెలంగాణ- నవాబ్‌పేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు పథకం నిష్పక్షపాతంగా అమలులో భాగంగా ప్రతి ఒక్క పేదవారికి ఇళ్ళు అందేలా ఒక కమిటీ ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య అన్నారు. ఇందిరమ్మ కమిటీ లు ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో గ్రామ గ్రామానికి ఇందిరమ్మ కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడంతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు నవాబుపేట్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం కమిటీని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట్ల రాజేష్ దేవని ఆనంద్ మల్లేష్ యాదవ్ సల్లావుద్దీన్ బంక ఆంజనేయులు వెంకటయ్య నీలకంఠ పుట్టి శ్రీనివాస్ మరికంటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు,సరుకులు పంపిణీ



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని లోకిరేవు గ్రామ పంచాయతీలో పనిచేసే సిబందికి దసరా కానుకగా మాజీ వార్డు మెంబర్ చింతకింది సురేందర్ గౌడ్ తన సొంత డబ్బులతో సరుకులు పంపిణీ చేశారు.పంచాయతీ పరిధిలోని ప్రతి కాలనీలో పరిశుభ్రత పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తరలించడం డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి వీదుల్లో విద్యుత్ దీపాలు ఎప్పటికప్పుడు సరిచేసి గ్రామ ప్రజల యోగక్షేమాల ఆరోగ్యంగా ఉంటున్నారంటే గ్రామ పంచాయతీ సిబ్బంది కృషి ఫలితంమేనని నని కొనియాడారు.చాలీ చాలని జీతాలతో కుటుంబ పోషణ పట్ల ఇబ్బందులు పడుతున్నారనే సదుద్దేశంతో పండుగకు సరుకులు పంపిణీ చేయాలని అనుకున్నానని సురెందర్ తెలిపారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు గుండేటి యాదయ్య ,వంగూరి రాజు, గోరెంక లింగం, రాకేష్ రెడ్డి ,చాకలి శ్రీనివాస్ ,కొత్త నరేష్ ,కుంటోళ్ళ శేఖర్, కటికే రవి, వడ్డే నరసింహులు ,జహంగీర్ పాషా, సన్నామోని వినోద్, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ :బాలానగర్ మండలంలో పనిచేస్తున్న పంచాయతి



కార్మికులకు దసరా పండుగ సందర్భంగా కార్మికులకు మాజీ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి పంచాయతీ కార్మికులకు నూతన దుస్తులను అందించారు.గ్రామ పంచాయతీ కార్మికులకు కొత్త బట్టలు పంపిణీ చేసిన గ్రామ మాజీ సర్పంచ్ విజయ లక్ష్మి తిరుపతి ప్రతి దసరా పండుగ కు మర్వకుండ సిబ్బందికి కొత్త బట్టలు పంపిణీ చేస్తున్నారు. కాంగ్రెస్ పాలమూరు జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి బాలానగర్ గ్రామ పెద్దలు,ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి అన్న శనివారం పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించి, సంతోషమైన పండగ పూట గ్రామ శుభ్రత కోసం పాటు పడే సిబ్బంది కూడా సంతోషంగా ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా ప్రతిఒక్కరికీ కోత్త బట్టలు పంపిణీ చేశారు.మా సంతోషాన్ని కూడా పంచుకున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎస్సైని సస్పెండ్ చేయాలని జాతీయ రహదారిపై రాస్తారోకో

- పోలీసుల నిర్లక్ష్యంతోనే ...
- బాలానగర్ చౌరస్తాలో ప్రమాదాలు.
- గాలిలో కలుస్తున్న ప్రయాణికుల ప్రాణాలు
- ప్రతి శుక్రవారం ఒక ప్రమాదం

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద ఫ్లై ఓవర్ వంతెన నిర్మించకపోవడంతో ప్రతి శుక్రవారం ఏదో ఒక రూపంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే సంతలో పోలీసులు ట్రాఫిక్ కానిస్టేబుల్ నియమించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.శుక్రవారం బాలానగర్ మండల పరిధిలోని మదంపల్లి గ్రామానికి చెందిన శీను అనే యువకుడు సంత బజారులో కూరగాయలు తీసుకొని బైక్ పై వెళుతుండగా వెనుక నుండి టిప్పర్ ఢీకొట్టడంతో ఒకడు అక్కడికక్కడే మృతి చెందాడు.ఎస్సై, పోలీసులు తమ సమస్యలు పట్టించుకోకపోవడంతో 44వ జాతీయ రహదారిపై గ్రామస్తులు, పలువురు గంటసేపు రాస్తారోకో చేశారు.



ఆకలితో ఉన్న వారికి అన్నం పెడతాం

- జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి

నవతెలంగాణ- నవాబుపేట

ఆకలితో ఉన్న వారికి అన్నం పెడతానని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి అన్నారు. నవాబుపేట మండల కేంద్రానికి సంతకు వచ్చే (అంగడి) ప్రజల కొరకు జేకే ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఆరోవారం ఉచిత భోజనాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే తమ ట్రస్ట్ సేవా కార్యక్రమంలో భాగమన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.దసరా ఉత్సవాలలో భాగంగా ప్రజలకు ఫించన్ సరుకులు కోళ్ళు పంపిణీ చేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జేకె ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు, మండల సీనియర్ నాయకులు టంకర నిరంజన్, కాంగ్రెస్ నాయకులు కమ్మరి శ్రీకాంత్ ,జోగు చందు ,తదితరులు పాల్గొన్నారు.





క్రీడాకారులకు వాలీబాల్ కిట్ పంపిణీ

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల కేంద్రంలోని గాయత్రినగర్ కాలనీలో వాలీబాల్ క్రీడాకారులకు మండల కేంద్రానికి చెందిన గోవిందుగారి శివ కుమార్ తన సొంత డబ్బులతో వాలీబాల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఒత్తిడిని తగ్గించే మార్గం అని అన్నారు.క్రీడలను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో వారికి వాలీబాల్ కిట్ అందజేశానని తెలిపారు.క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయిలో బహుమతులు పొందాలని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోటీలకు ఎంపికై తమ సత్తా చాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ట్ నాయకులు కోట్ల రాజేష్, బంక వెంకటయ్య ,బంక ఆంజనేయులు ,నర్సింహులు, రాజు ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



సీఎం రాకతో మురిసిన కొండారెడ్డిపల్లి

- కొండారెడ్డిపల్లిలో ఘనంగా దసరా సంబరాలు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.

నవతెలంగాణ- వంగూరు

బతుకమ్మలు, బోనాలు,గజమాల,పూలవర్షంతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన గ్రామస్తులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దసరా పండగను ఆయన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రత్యేక హెలీకాప్టర్‌లో తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి చేరుకున్న ఆయన ముందుగా రంగురంగుల బతుకమ్మలతో, గజమాలతో, పూలవర్షం కురిపిస్తూ గ్రామ స్తులు,అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగి అందరినీ పలకరిస్తూ ముందుకు కదిలారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో మొట్ట మొదటి సారిగా స్వగ్రామానికి రావ డంతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో ఉప్పొంగి పోయారు.గ్రామపంచాయతీ కార్యాలయం ముందర ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు 45 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పశువైద్యశాల, 58 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్, 55లక్షలతో అత్యాధునికంగా నిర్మించిన యాదయ్య స్మారక గ్రంథాలయ భవనాన్ని,72లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు కొండారెడ్డిపల్లిలో భూగర్భ మురుగు నీటి పైప్‌లైన్ నిర్మాణం, మురుగునీటి శుద్ధి కేంద్రం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి 18 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే గ్రామంలో 64 లక్షలతో అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, ప్రధాన రహదారి మీదుగా విద్యుత్తు దీపాలంకరణ పనులకు, 32 లక్షలతో నిర్మించే చిల్డ్రన్‌పార్కు, బహిరంగ వ్యాయామశాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి శంకుస్థాపనలు చేశారు.అనంతరం గ్రామ పంచాయతీ భవనం ముందు మామిడి మొక్కను నాటారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయంకు చేరుకున్న ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో పూజారులు స్వాగతం పలకగా స్వామి వారి దర్శించుకున్నారు.అనంతరం శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దసరా పండగ సందర్భంగా గ్రామశివారులోని జమ్మి చెట్టు దగ్గరికి చేరుకొని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి దసరా పండగను స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంట నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ,మాజీ జెడ్పీటీసీ కెవీఎన్ రెడ్డి, మాజీ ఎంపీపీ భీమమ్మ లాల్ యాదవ్ ,కృష్ణారెడ్డి, వేమారెడ్డి ,బొజ్జ కృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి ,నలుమూలల నుంచి స్థానిక ప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



నవతెలంగాణ- మిడ్జిల్

దసరా పండుగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామానికి వచ్చి దసరా వేడుకల్లో పాల్గొని కొండారెడ్డిపల్లి నుంచి కొడంగల్ కు బయలుదేరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మిడ్జిల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు,అఖిల పక్ష నాయకులు ,మార్కెట్ డైరెక్టర్ బంగారు స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వాహనాన్ని ఆపి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ ప్రేమతో పలక రించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గౌస్, ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేష్, మండల నాయకులు, మార్కెట్ డైరెక్టర్ బంగారు, పాల్గొన్నారు.

సీఎంను చూడనియ్యలేదు పోలీస్ సిబ్బంది
మీడియా మిత్రులపై చిన్నచూపు

నవతెలంగాణ-వంగూరు

కొండారెడ్డిపల్లి ముద్దుబిడ్డ ఎనుమల రేవంత్ రెడ్డి సీఎం కావడం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి కి చాలా గర్వ కారణం. మా కొండారెడ్డి పల్లిలో పుట్టి మా మధ్య పెరిగి మా కొండారెడ్డి పల్లి గ్రామానికి విజయ దశమి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వస్తే మా కొండారెడ్డిపల్లి గ్రామస్తులు దగ్గరికి వెళ్లి విజయదశమి శుభాకాంక్షలు తెలుపుదామనుకుంటే పోలీస్ సిబ్బంది కలవనియలేదని గ్రామస్తులు తెలిపారు. చాలా ఇబ్బందులకు గురి చేస్తూ ముఖ్యమంత్రి ముందు అతివినయం చూపిస్తూ మమ్మల్ని సీఎం సారుని చూడ నివ్వకుండా దూరంగా నెట్టి వేయడం వేయడం చాలా బాధాకరం.కొండారెడ్డిపల్లి గ్రామస్తులు పొలిమేర దాటి తిరిగి మళ్లీ రావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది.దసరా పండగ అని కొండా రెడ్డిపల్లికి వేరే గ్రామాల చుట్టాలు వచ్చినవారు బాధలు వర్ణనాదితం.ఇక మీడియా మిత్రులకు ఎస్పీ, డీఐజి మాకు ఎంట్రీ పాసులు ప్రక్షాళన చేసి ఇచ్చింద్రు బాగుంది. గత మూడు నెలల నుంచి కొండారెడ్డిపల్లి లో జరుగుతున్న అభివృద్ధి పనుల పై మండల రిపోర్టర్లు ప్రతి న్యూస్ క్షుణ్ణంగా పంపించి కష్టపడిన వారికి మండల రిపోర్టర్లకు ఎంట్రీ పాసులు ఇవ్వకపోవడంచాలా బాధాకరమని అసంతృప్తిని తెలిపారు.ఏదేమైనాప్పటికీ సీఎం సొంత ఊరికి రావడం కొందరికి సంతోషకరమని కొందరూ తెలిపారు.

మనసులోని అవలక్షణాలని జయించినప్పుడే నిజమైన దసరా

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మనసులో ఉన్న అవలక్షణాలని జయించి నప్పుడే నిజమైన దసరా పండుగ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి . అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రం లోని, బాలుర జూనియర్ కళాశాల మైదానంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన దసరా ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, చెడు ఎక్కడైనా ఉండొచ్చు సమాజంలో ఉండొచ్చు, చుట్టుపక్కల ఉండొచ్చు, కానీ మనలో ఎంత చెడు ఉంది ఆ చెడు అధిగ˜మించి ఎంత మంచి పెంపొందించుకున్నాం అన్నదే ఈ పండగ ముఖ్య ఉద్దేశం అని ఆయన చెప్పారు. దశకంఠుడు అంటే మన మనస్సులో ఉన్న అవ లక్షణాలని తొలగించాలన్నారు. శుద్ధి అయితే , ప్రతి రోజు కూడా దసరా పండుగే అని ఆయన చెప్పారు. కక్షల తోటి, పగల తోటి, ప్రతీకారాల తోటి వచ్చేది ఏమీ లేదని, మన శరీరం దహించడం తప్ప ఏమీ రాదని, కాబట్టి ప్రేమ, ఆప్యాయత, అనురాగం, సమానత్వం తోటి మనం హాయిగా జీవించ గలమని స్పష్టం చేశారు. ఇంతటి గొప్ప సందేశం దసరా రోజు వస్తుందన్నారు. కాబట్టి, భావితరాలకు అందించాలనే సంకల్పం తోటి పెద్దలు ఇలాంటి గొప్ప కార్యక్ర˜మానికి అంకురాపన చేసి ఉత్సవాలు జరిపించి ఈ ఉత్సవాలు ద్వారా ప్రజలందరికీ,భావితరాలకు దసరా విశిష్టత అందింస్తున్నారని ఆయన చెప్పారు. అనంతరం జరిగిన రకరకాల బాణాసంచా ఆహు తులను ఆకట్టుకున్నయన్నారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపి.డికె. అరుణ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ రావు, చంద్రయ్య, ధ్వజధారి అచ్చుగట్ల అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కె.ఎస్ రవికుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, మాల్యాద్రి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

నవతెలంగాణ- నవాబ్ పేట

దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.దసరా పండుగ సందర్భంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సాయంత్రం 5 గంటల సమయంలో జమ్మి చెట్టుకు శమీ పూజ చేసి అందరూ అలయ్ బలయ్ తీసుకోవడం ఆనవాయితీగా వస్తోందని పెద్దలు అంటున్నారు. తమ పూర్వీకుల నుండి నేటి వరకు అదే కొనసాగించాలని అన్నారు .అమావాస్య నాటి నుండి దేవి శ్రీ నవరాత్రులలో అమ్మవారిని పూజిస్తారు. పదవరోజు రాత్రి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగి ంపులు జరిపి ముగింపు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా ఆటపాటలతో సందడి చేస్తూ అమ్మవారికి నిమజ్జనం చేస్తారన్నారు.గ్రామ ప్రజలు ఐకమత్యంగా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలంటూ వేడుకుంటారు. సందర్భంగా లింగం పల్లి గ్రామంలో మాజీ జడ్పీటీసీ రవిందర్ రెడ్డి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ నవాబ్ పేట లో మాడెమోని నర్సిం హులు రంగారావు నర్సింహ చారి గోపాల్ గౌడ్ ,కొల్లూరులో వాసు యాదవ్ ,రాజు, రఘు,గుప్తగోపాల్‌గౌడ్ ,కృష్ణగౌడ్, నర్సింహచారి పాల్గొన్నారు.



నిరంకుశ మతోన్మాద పాలన వల్లే ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కేంద్రంలోని బీజేపీ పభుత్వ నిరంకుశ మతోన్మాత పాలన వల్లె ప్రొఫెసర్ సాయి బాబా అకాల మరణం పొందారని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు, ఎం కురుమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మేధావి సంపూర్ణ వికలాంగుడైన ప్రొఫెసర్ సాయి బాబాను పదేళ్ల తప్పుడుఅభియోగాలపై జైల్లో నిర్బంధించారని తెలిపారు. నిరంకుశ మతోన్మాద బీజేపీ పాలనవల్లే ఆయన అకాల మరణం చెందాడని వారు ఆరోపించారు. అక్టోబర్ 12న హైదరాబాద్ నిమ్స్ లో తుది శ్వాస విడిచిన ప్రొఫెసర్ సాయిబాబాకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించామన్నారు. ఆయన మరణం భావి భారత్ కు తీరని లోటని తెలిపారు. వికలాంగుడైన సాయి బాబా ను మతోన్మాదుల పదేళ్ల పాటు నిర్బంధించిందని ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన కనీస మానవీయతను మోడీ ప్రభుత్వం చూపించలేదన్నారు. తర్వాత నిర్దోషి అని తీర్పు వచ్చిందన్నారు.ఆయన చావుకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని చెప్పారు. నిరపరాధిగా చివరకు న్యాయస్థానం తీర్పు ద్వారా విడుదలైనప్పటికీ అప్పటికే ఆరోగ్యం దెబ్బతిన్నదని చెప్పారు సమత సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషిచేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చాలని కేవీపీఎస్ పేర్కొన్నదన్నారు. ఆయన మృతికి కేవీపీఎస్ జిల్లా కమిటీ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో రంగారెడ్డిగూడ గ్రామపంచాయతీలో బోల్ల యాదయ్య(65) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన నాయకులు పాసులపూడి ప్రశాంత్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాసులు, కుమ్మరి శేఖర్, రవికుమార్, మున్నూర్ యాదయ్య, గోపాల్, కుమార్ రెడ్డి, వడ్ల వెంకటేష్ గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలో కుత్నేపల్లి గ్రామపంచాయతీలోని బోడగుట్ట తండాలో నేనవత్ తుల్స్య నాయక్(74) అనారోగ్యంతో మరణించారు మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేవ్యానాయక్, మోహన్ దాస్, రమణ, ప్రవీణ్, నార్య, బాలు, సంతోష్, దేవ్ సింగ్, వినోద్, మోహన్, సోంలా బాలకోటి తండా వాస్తవ్యులు బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబా ఆశయ స్ఫూర్తితో ముందుకు పోదాం

- ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

సమాజ పరివర్తన కోసం, భవిష్యత్తు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రొఫెసర్ జిఎన్. సాయిబాబా ఆశయాల స్ఫూర్తిని ముందుకు తీసుకు పోదామని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జి ఎన్ సాయిబాబా సమ స్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా శనివారం రాత్రి 8 గంటల 30 నిమి షాలకు చని పోయినట్లు వారు వెల్లడించారు.. గత 15 రోజులుగా ఆయన గాల్ బ్లాడర్ లో ఏర్పడిన రాళ్ల తొలగింపు కోసం నిమ్స్ హాస్పిటల్లో చికిత్స తీసు కుంటూ . శస్త్ర చికిత్స జరిగిన తర్వాత శరీరంలో ఇన్ఫెక్షన్ పెరుగుతూ. ఈ క్రమంలోనే ఆయన మరణం సంభవించిందన్నారు.చివరికి కుటుంబ సభ్యులు పంపిన మందులు కూడా సమయానికి అందించలేదు. 9 ఏళ్ల నిర్బంధం తర్వాత మహారాష్ట్ర హైకోర్టు సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించింది. ఏ తప్పు లేకుండా జైలు శిక్షతోపాటు ఆయన ఉద్యోగం కూడా కోల్పోయి కుటుంబమంతా గడ్డు పరిస్థితి అనుభవించవలసి వచ్చింది. తీవ్ర వత్తిడి లో కూడా ఆయన తన ప్రజా స్వామిక విశ్వాసాలు వదిలి పెట్టలేదు. దేశమంతట ఆదివాసులు, దళితులు, మైనార్టీలు, మహిళలు అనుభవించిన హింసను వ్యతిరేకించి వారి పోరాటాలకు తన అండ ప్రకటిస్తూ జైలు నుండి అనేక రచనలు ప్రకటించారు. జైలు జీవితమే ఆయన మరణానికి కారణం. పాలకులు దీనికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో ఏం రాఘవాచారి పాలమూరు అధ్యయన వేదిక,, ఆదిత్య డిటిఎఫ్, ఎస్ వెంకటేశ్వర్లు డిటిఎఫ్, నాగ భూషణం తెలంగాణ ప్రజా ఫ్రంట్, మన్నెం కొండ తెలంగాణ ప్రజా ఫ్రంట్, కే వామన్ కుమార్ డిటిఎఫ్, తిమ్మప్ప పాలమూరు అధ్యయన వేదిక, కేసీ వెంకటేశ్వర్లు పాలమూరు అధ్యయన వేదిక, ఉదయ మిత్ర ప్రముఖ కవి, లక్ష్మణ్ గౌడ్ కవి రచయిత, జలాలుద్దీన్ సామాజికవేత్త, అబ్దుల్ అజీమ్ డిటిఎఫ్, శ్రీ కే సుభాష్ సోషల్ వర్కర్,, రఫీ డిటిఎఫ్, ఎం బాబురావు రిటైర్డ్ లెక్చరర్, ఆర్ కొండయ్య హమాలీ సంఘం నాయకులు, వి నరసింహ విద్యార్థి నాయకులు, రవీందర్ గౌడ్ డీటీఎఫ్, ఆర్ రాజు, డి హెచ్‌పిఎస్, మహేష్, డిహెచ్‌పిఎస్ సురేష్ ,ఏఐటియుసి, మమ్మద్ జలాల్ పాషా టీఎఫ్‌టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ


మహిళకు కుట్టు మిషన్ అందజేస్తున్న మాజీ మంత్రి

నవతెలంగాణ -వనపర్తి
దసరా పండుగ సందర్భంగా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు గన్నోజు మోహన్, బులియన్ మర్చంట్ అధ్యక్షుడు ప్రసాద్‌చారీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ తమ సంపాదనలో కొంత భాగం పేదలకు, అభాగ్యులకు సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడం వల్ల ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. అది చాలా మందికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఎం నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -పాన్‌గల్
వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 9, 10 వతేదీల్లో జరిగే జిల్లా సీపీఎం వనపర్తి జిల్లా మూడో మహాసభలను జయ ప్రదం చేయాలని పార్టీ మండల నాయకులు కోరారు. ఆదివారం మండలంలోని రేమద్దులలో సీపీఎం గ్రామ కమిటీ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ -పాన్‌గల్
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త ఉద్యమించాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ పిలుపు నిచ్చారు. ఆదివారం పానగల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు జి.వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి జబ్బార్‌తో పాటు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్, మండల కార్యదర్శి బాల్యనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని విమర్శించారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మతతత్వ రాజకీయాలు చేయడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించడం తప్పా పేద ప్రజలకు అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి 11 నెలలు గడిచినా అమలు చేయడంలో విఫలమైందన్నారు. సీపీఎం పార్టీ జిల్లా మూడో మహాసభలు నవంబర్ 9,10 తేదీల్లో వీపన్‌గండ్ల మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో రైతులు, కూలీలు, నిరుద్యోగులు , విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. మహాసభ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. సీపీఎం మండల కార్యదర్శి బాల్య నాయక్ మాట్లాడుతూ పాన్‌గల్ మండల కేంద్రంలో ఈ నెల 24వ తేదీన మండల మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మండల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రెండు మహాసభలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు సూర్యవంశం రాము, ఎం.వెంకటయ్య, ఆంజనేయులు, భగత్, జములయ్య భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి రూ.10 లక్షల విరాళం


విద్యార్థులకు స్టడీ చైర్స్ అందజేస్తున్న దాతలు

నవతెలంగాణ- పెబ్బేర్
పెబ్బేరు మండలంలోని యాపర్లకు చెందిన ఎన్ఆర్ఐ సూదిరెడ్డి శ్రీహరి రెడ్డి గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 10 లక్షలు విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. దసరా పండగకు వచ్చిన ఆయనను హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పూర్వ విద్యా ర్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ దాదాపు నలభై ఐదు సంవత్సరాల కిందట తమ గ్రామంలో నిర్మించిన పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందన్నారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా భవన నిర్మాణం , విద్యార్థుల బోధనా సామాగ్రి కోసం తన వంతుగా సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచిగా చదివి గ్రామానికి పేరు తేవాలని సూచించారు. అనంతరం ఈ విద్యా సంవత్సరం పది, ఏడో తరగతిలో ప్రతిభ కనబర్చే వారికోసం గోల్డ్ కైన్స్ అందజేశారు. పాఠశాలలో లైబ్రరీ గదిని గ్రామ పెద్ద సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఇదే గ్రామానికి చెందిన దాతలు సూగూరు సత్యనారాయణ పదో తరగతి పిల్లలు చదువుకోవడానికి స్టడీ చైర్లు అందించగా, ముంత శ్రీనివాస్‌యాదవ్ విద్యార్థులకు రెండు జతల ఏక రూప దుస్తులు అందజేశారు. గ్రంథాలయ పుస్తకాల కోసం గ్రామస్తులు విజయకుమార్ రూ.10 వేలు, డా.యాదగిరి రూ.5వేలు, గ్రామ వినాయక యువజన సంఘం రూ.15వేలు ప్రకటించారు. దాతలను ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు మైనొద్దీన్, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్.నరేందర్‌రెడ్డి, విక్రమ్ గౌడ్, గోకారి, ఆర్‌డీఎస్ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్, గాయకుడు ఎం.ఎ.సత్తార్, స్వరాజ్యం బాబురెడ్డి, బైరోజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్


హోటల్‌ను ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ -మదనాపురం
యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ సూచించారు. మదనాపురం మండల కేంద్రంలో కొన్నూర్ గ్రామానికి చెందిన చుక్క రవి ఏర్పాటు చేసిన సాయి బోజన హోటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన హోటల్ యజమాని రవిని అభినందించి యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదుగుతూ నలుగురికి ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచులు రామ్ నారాయణ, కోట్ల తిరుపతయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దసరా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఊరే గిం పుగా జాతర మైదానంలోని జమ్మిచెట్టు వద్దకు వెళ్లారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణ ప్రజలకు జమ్మి పంచి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మున్సి పల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండలం మస్తీపురం గ్రామంలో రాష్ట్రా పోలీస్‌శాఖ ఐజీ రమేష్ రెడ్డి ఇంటి వద్ద దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

శమీ పూజలో రాజవంశీయులు, ఎమ్మెల్యే

వనపర్తి : వనపర్తి పట్టణంలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో వనపర్తి సంస్థానాధీశులు రాజా కృష్ణ దేవరావు, యువరాజ అరుద్ర రావుతో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొని ఆయుధ, శమీ పూజ నిర్వహించారు. అనంతరం రాజవంశీయుల కాలం నుంచి వస్తున్న సాంప్రదాయ పద్ధతిగా కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల నుంచి నల్ల చెరువు కట్ట వరకు ఆయుధ సంపత్తితో ఊరేగింపు గా తరలివెళ్లారు. అక్కడ శమీ పూజ నిర్వహించి పట్టణ, నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.


వనపర్తిలో ఆయుధపూజ చేస్తున్న రాజా కృష్ణదేవరరావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రజలు శనివారం విజయ దశమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా జమ్మి చెట్టుకు వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఒకరకొకరు జమ్మి(బంగారు) ఇచ్చి పుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


వనపర్తిలో ర్యాలీగా వెళ్తున్న రాజా కృష్ణదేవరరావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి


ఆత్మకూరులో శమీ పూజ చేస్తున్న మున్సిపల్ చైరపర్సన్ గాయత్రి దపంతులు


మదనాపురంలో జమ్మిచెట్టు వద్దకు ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

వైభవంగా ముగిసిన నవరాత్రోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూర్
తొమ్మిది రోజులుగా వైభవంగా కొనసాగిన దుర్గాదేవి నవరాత్రోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి మండపాల నిర్వాహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా బాల బ్రహ్మేశ్వరస్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, నీలకంఠ స్వామి దేవాలయం, కేశవనగర్ లో ఏర్పాటు చేసిన మండపాల నుండి అమ్మవారి విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో మహిళలు బతుకమ్మ పాటలు చిన్నారుల అడుగుల, చెక్క భజనలు, పోతురాజుల విన్యాసాలు అలరించాయి. కన్నుల పండువగా సాగిన ఊరేగింపు అనంతరం సమీప చెరువులో అమ్మవారి విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తొగుటవీర



క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరి దేవీ ఆలయంలో అమ్మవారికి హోమం, కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రాలను భక్తి శ్రద్ధలతో ఊరేగిపుగా నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, దాతలు శీక్ష రాములు అలివేలమ్మ, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం: నవరాత్రాతోత్సవాల్లో భాగంగా మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దుర్గాదేవి మండపం వద్ద మహిళలు బొడ్డెమ్మలు, బతుకమ్మ ఆటా పాటలతో అలరించారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి దగ్గరలోని డ్యాంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.


మదనాపురం మండలంలోని నెలకొల్పిన మండపాల వద్ద దుర్గాదేవికి పూజలు చేస్తున్న యువకులు


ఆత్మకూరులో దుర్గాదేవి నిమజ్జన ఊరేగింపులో చిన్నారుల చెక్క భజనలు, పోతురాజుల విన్యాసాలు

బాల్య స్నేహితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- మదనాపురం
మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామానికి చెందిన ఖాజా హుస్సేన్ ఇటీవల బ్రెయిన్ సర్జరీ చేసుకున్నారు. ఆదివారం అతని బాల్య మిత్రులు1995-96వ సంవ త్సరం బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఖాజా హుస్సేన్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 72 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తనకు టుంబానికి బాసటగా నిలిచిన తోటి మిత్రులకు ఖాజా హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, సాయిలు యాదవ్, మహేష్, రషీద్, రాజు, నక్క రాములు, పరుశరాములు తదితరులు ఉన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- వనపర్తి
రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బంకల బచ్చయ్య అనారోగ్యం కారణంగా ఆదివారం మృతి చెందాడు. ఈ విషయాన్ని గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు, ఉమ్మడి మండలాల ఇన్చార్జ్ సత్యశీలా రెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బాధితకుటుం బానికి సంతాపం తెలిపి మేఘన్న అభయ హస్తం ద్వారా బాధిత బంకల బచ్చయ్య కుటుం బానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శక్తికి మించి అభివృద్ధి చేశా

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి


'భాగ్యనగర్ పోస్టు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి
యం.వి.రాఘవరెడ్డి ఎడిటర్‌గా రూపొందించిన 'భాగ్యనగర్ పోస్టు' పుస్తకాన్ని తన జన్మదినం, దసరా పండుగ సందర్భంగా కవులు, కళాకా రులు, సాహితీవేత్తలు, ప్రజాప్రతినిదుల సమక్షంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై అభిమానంపై పండుగ ఉన్నా అందరూ కార్యక్రమం దిగ్విజయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక దసరా పండుగ అన్నారు. దసరా పండుగ తనకు అత్యంత ప్రీతికరమన్నారు. తనకు కీర్తి ప్రతిష్ఠల మీద ఆసక్తి లేదని, శక్తిమేరకు చేసే ప్రతి పని చిత్తశుద్ధితో చేస్తానని చెప్పారు. ప్రజల జీవితాల్లో మార్పు కోసం కృషి చేయడం తన అభిమతం అన్నా రు. ఈ సందర్భంగా రాజా రామేశ్వర్ రావు గురించి మాట్లాడుతూ 'వనపర్తి రాజు అయినా, ఆఫ్రికా అంబాసిడర్ అయినా, ఎంపీ అయినా తన విగ్రహాలు ఎక్కడా పెట్టొద్దని తన వీలునామలో రాశారని, జీవితంలో అవకాశం వచ్చిందిని అందుకు శక్తికి మించి అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. జీవితంలో వచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రాఘవరెడ్డి, కోట్ల వేంకటేశ్వర రెడ్డి, ఏ.కాశన్న, సి.కిరణ్ కుమార్, భాస్కర్‌రావు, బలరాం, వనపట్ల సుబ్బయ్య, నారాయణ్‌రెడ్డి, గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్లు నాగన్న యాదవ్, కంచె రవి, ఉంగ్లం తిరుమల్, గులాం ఖాదర్‌ఖాన్, జోహేబ్ హుస్సేన్, ఇమ్రాన్, జహంగీర్, మాణిక్యం, కృష్ణవేణి, స్టార్ రహీమ్, సూర్యవంశపు గిరి, హేమంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా శశిధర్

నవతెలంగాణ- ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా చికినే శశిధర్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ నాగరాజు కోస్గికి బదిలీ కాగా ఆయన స్థానంలో శశిధర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.



బహుజనుల బాంధవుడు రేవంత్ రెడ్డి

- వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు

నవతెలంగాణ- వనపర్తి
అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కులగణన ఉత్తర్వులు జీవో 18ని విడుదల చేసి బీసీ కులగణనపై మాట నిలబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహుజనుల బాంధవుడుగా నిలిచారని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు అంటూ బీసీలను భ్రష్టు పట్టించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీసీలకు సముచిత న్యాయం కల్పిస్తూ ముందుకు వెళుతుందని అన్నారు. గతంలో తమిళనాడులో 1982లో అంబాకర్ కమిషన్ నూరు శాతం జనాభా కుల గణన కుటుంబ సర్వే చేయడం వల్లనే తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లకు ఆధార మైందన్నారు. 2016లో కర్నాటకలో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వహించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగనే కుల గణన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశంకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | అక్టోబర్ 14, 2024 | www.navatelangana.com

ఎ.రాముకు ఘన సన్మానం



నవతెలంగాణ- పెంట్లవెల్లి

ఈ నేల 9న ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలను అందజేశారు. పెంట్లవెల్లి కి చెందిన ఎ.రాము తండ్రి లక్ష్మన్న స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషులో ఉద్యోగం సంపాదించి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం కోసం ఎంతో కష్టపడి చదివానని దానికి ప్రతిఫలంగా ఈరోజు అనుకున్నా ఆశయానికి చేరుకున్నానని తెలిపారు. విధి నిర్వహణలో ఎంతో మది విద్యార్థులను తీర్చిదిద్దుతానని పెర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి అనుకున్న ఆశయానికి చేరుకోవాలని కోరారు. చదువుకు పేద ధనిక వ్యత్యాసం లేదని వారన్నారు.

హైమాస్ట్ లైట్‌ను ఎమ్మెల్యే ప్రారంభం



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ పై స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో ఘనంగా అలంకరించారు. విద్యుత్ అలంకరణ తో మినీ ట్యాంక్ బండ్ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చెరువు సమీపంలో మూసా మస్జీద్ వద్ద ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలన్న ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆ వీధి ప్రజలు కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అంబరన్నంటిన 'బతుకమ్మ'

- దుర్గామాత విగ్రహ ఊరేగింపు సంబరాలు
- అలరించిన కోలాటాలు, బతుకమ్మలు



నవతెలంగాణ- తెలకపల్లి

బతుకమ్మ, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో బతుకమ్మ ఊరేగింపు సంబరాలు, దుర్గామాత ఊరేగింపు కార్యక్రమాలను భక్తులు, ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు బతుకమ్మలను, దుర్గామాత ఉత్సవ విగ్రహాలను గ్రామాల పుర వీధుల గుండా భాజా భజంత్రీలతో ,కోలాటాలు బతుకమ్మలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో అశేష జన వాహిని మధ్య మహిళలు గ్రామస్తులు దుర్గామాత ఊరేగింపులో పాల్గొని, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి కోలాటాలు, బతుకమ్మ పాటలతో ఊరేగింపులో పాల్గొన్నారు. స్థానిక పెద్ద చెరువులో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనసూయ సుధాకర్, మాజీ ఎంపీటీసీ విజయమ్మ వెంకటయ్య గౌడ్, సత్యపాలరావు, మాధవ గౌడ్, దుర్గామాత విగ్రహ కమిటీ సభ్యులు నరేష్ ,శివ, చిన్న, శివ, సాయిరాఘవ, ఓంకార్, శివ, వెంకటేష్ , యాదయ్య, ప్రజలు పాల్గొన్నారు.

23నుంచి మహిళలకు శిక్షణా తరగతులు

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మహిళలకు 45 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వప్రసాద్,శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు.ఉచిత టైలరింగ్, మగ్గం జ్యూట్ బ్యాగ్స్ కుట్టుట తయారీ శిక్షణ పొందుటకు దరఖాస్తు చేసుకునే మహిళలు కనీసం చదవడం, రాయడం రావాలన్నారు. మహిళా శిక్షకురాలు చే 45 రోజులపాటు వీరికి కోర్స్ లలో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు.శిక్షణ సమయంలో ఉచిత భోజనం,నివాస వసతి కలదు.మహిళా అభ్యర్థులు ఈనెల 23 వరకు (తేదీ 23-10-2024 వరకు)శిక్షణ తరగతులు ఈనెల 23-10-2024 నుండి ప్రారంభం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ చెరువు పక్కన గల భగవాన్ శ్రీ సత్య సాయి బాబా దేవాలయంలో ఉంటుందన్నారు. బయోడేటా,రెండు ఫోటోలు సెల్ నెంబర్ ,వివరాలతో నేరుగా దరఖాస్తు చేసుకోనవలెనని తెలిపారు. లేడీస్ టైలరింగ్ .మగ్గం వర్క్.జ్యూట్ బ్యాగుల తయారి కుట్టుట ట్రెనింగ్ ల ధర ఖాస్తులు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా దేవాలయం,ట్యాంక్ బండ్ పక్కన, నాగర్ కర్నూల్ లో నేరుగా ఉదయం10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల లోపు అందజేయాలనికోరారు. వివరాలకు 9441303182, 628 1412245 లో సంప్రదించాలని పిలుపునిచ్చారు.

పేదలకు సేవ చేయడమే అనిల్ రెడ్డి లక్ష్యం

- ఆపద్బాంధవుడు మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు సేవ చేయడమే జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి లక్ష్యమని, పేద ప్రజల ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ, యాదవ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోవిందు పర్వతాలు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపారు.తక్షణమే అర్థిక సహాయం కింద 5వేలు వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివానంద్ యాదవ్, సంగోజు వెంకటేశ్వర్లు, శ్రీశైలం, శివరాజ రమేష్,జంగయ్య,శ్రీను, మహేందర్,శివ,కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ - ఊరుకొండ

దసరా పండగ సందర్భంగా ఇప్పపహాడ్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా వారికి మాజీ సర్పంచ్ దుబ్బ వనజ బాలస్వామి, స్కూల్ ఛైర్మెన్ దుబ్బ శివయ్య బహుమతులు ప్రదానం చేశారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని ఇప్పపాడు గ్రామంలో బహుమతుల ప్రధానంలో టోర్నమెంట్ లో విన్నర్స్ టీం కొమ్మగోని రాఘవేందర్ కు దుబ్బ వనజ బాలస్వామి10వెలు మొదటి బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి రన్నర్స్ టీం బెక్కరి అల్వాల్ రెడ్డికి దుబ్బ శివయ్య 5వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రీడాకారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా దసరా పండుగ



వెల్దండలో..

నవతెలంగాణ- వెల్దండ

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శనివారం దసరా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని ఆలయాల నుండి ర్యాలీగా బయలుదేరి గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాలలో జమ్మి చెట్టు కు శమీ పూజ నిర్వహించారు.

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ ముక్కిడి గుండం గ్రామంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో దేశవత్ వెంకట్ సౌజన్యం తో దసరా పండుగ సందర్భంగా దేశవత్ పవన్ స్మారక వాలీబాల్ పోటీలు నిర్వహించారు.ఆట ప్రారంభ సూచికంగా దేశవత్ పవన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిస్తూ క్రీడాకారులు శ్రద్ధాంజలి ఘటించారు. సందర్భంగా శనివారం ముక్కిడిగుండం గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో వివిధ గ్రామాల క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో వాలీబాల్ పోటీలు ప్రారంభించారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి క్రీడాకారులు, గ్రామ ప్రజలు దేశవత్ శ్రీరాములు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, మాజీ ఎంపీటీసీ బోడమ్మ లోక్య, మాజీ సర్పంచ్‌లు ఎస్. దశరథం శారద లోకేష్, యూటీఎఫ్ జిల్లా నాయకుడు కే .శంకర్, డి. చంద్రు, ఎస్ క్రాంతి, గంగం మల్లేష్, పీఈటి రాజ మల్లయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పాపయ్య తదితర గ్రామ ప్రజలు క్రీడాకారులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో,పరిసర గ్రామాల్లో శనివారం విజయదశమి(దసరా) పర్వదిన వేడుకలు ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మామిడి తోరణాలతో గృహాలను అలంకరించి నూతన వస్త్రాలను ధరించి తమ పనిముట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శమీ (జమ్మి) వృక్షము దగ్గరకు చేరుకొని వేద పండితుల ఆధ్వర్యంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి జిమ్మి పత్రాలను(పచ్చ బంగారం) శనగలను పంచిపెట్టారు.ప్రజలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు పార్టీల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కొల్లాపూర్ రూరల్‌లో..



తెలకపల్లిలో..





నిరుపేద మహిళలకు మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి చీరలు పంపిణీ





నవ తెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకొని మానవతా విలువలు పెంపొందించేలా కృషి చేయాలని మాజీ ఎంపీపీ సత్తవరం నరసింహారెడ్డి అన్నారు. శనివారం తూడుకుర్తి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా ఆయన నివాసంలో దాదాపు మూడు లక్షల 50 వేల రూపాయలతో గ్రామ ఆడపడుచులకు చీరలు, వృద్ధులకు కాటన్ పంచ, అంగి పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. స్వగృహంలో దసరా కానుకగా సందర్భంగా గత 21 సంవత్సరాలనుండి దసరా పండుగ వచ్చిందంటే చాలు గ్రామ ఆడపడుచులకు తన వంతు సహాయంగా చీరలతో పాటు వృద్ధులకు పంచ,అంగీలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.మాజీ ఎంపీపీ సప్తవరం నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఎన్ని ఆస్తులు సంపాదించినా పేద ప్రజల సేవలోనే ఆనందం దొరుకుతుందని చెప్పారు.ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకొని పేదలను ఆదుకోవాలని కోరారు.అనారోగ్యానికి గురైన వారిని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజల ఆర్థిక ఇబ్బందులు చూసి చలించిపోయి తమలా మరొకరు బాధపడకూడదనే దృఢ సంకల్పంతో తను సంపాదించిన పేద ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ మానవసేవయే మాధవసేవ అని భావించి అధికారం ఉన్న లేకపోయినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తూ మన్ననలు పొందుతున్న వ్యక్తి నర్సింహారెడ్డి అని గ్రామ ప్రజలు కొనియాడారు. ఇలాంటి వ్యక్తులు ప్రతి గ్రామంలో ఉంటే ఆ గ్రామం ఆనందంగా ఉంటుందని, ప్రజలు నరసింహారెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రతి వ్యక్తి నర్సింహారెడ్డి సేవాభావాన్ని ఆదర్శంగా తీసుకుంటే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆనందంగా సుఖశాంతులతో జీవిస్తారని గ్రామ ప్రజలు ప్రస్తావిస్తారు.. ప్రతి గ్రామంలో ఇలాంటి దాతలు ముందుకు రావాలని అప్పుడే మానవత్వం పరిమళిస్తుందనివారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులకు హాజరైన ఉపాధ్యాయులకు ఈడీసి ఉత్తర్వులు ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పణ ..
- ఎస్టీయూ జిల్లా కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయు లందరికీ ఎన్నికల విధుల ధ్రువపత్రం జారీ చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.గత వేసవి సెలవులలో పార్లమెంట్ ఎన్నికల విధులలో పాల్గొనిన ఉపాధ్యాయులందరికీ ఎన్నికల విధుల ఉపస్థితి నిర్ధారణ ధ్రువపత్రం,ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఇ.డి.సి) ఉత్తర్వులను ఇవ్వవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కుమార్‌ని గురువారం కలిసి,ఆయనకు వినతి పత్రం అందజేశారు.ఎన్నికల ధ్రువీకరణ ఆలస్యమగుటచే గత 4నెలల నుంచి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు,పదోన్నతులు, బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆర్జిత సంపాదిత సెలవుల నమోదు (లీవ్ ఎన్ క్యాష్ మెంట్)లో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి ఈశ్వర్,రాష్ట్రకార్యదర్శి కొంగరి రమేష్,మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి,సంఘ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరికల్ సర్పంచి బరిలో సురిటి హరితేజ ?

- తల్లిదండ్రుల బాటలోనే సురిటి హరితేజ ప్రజా సేవలు
- సురిటి రాములు ముదిరాజ్ కాంగ్రెస్‌కి ఎనలేని సేవలు



నవ తెలంగాణ -మరికల్

మరికల్ గ్రామంలో గత 50 సంవత్సరాల పాటుగా సురిటి రాములు ముదిరాజ్ కాంగ్రెస్‌కి ఎనలేని సేవలు అందించడం జరిగింది. ఆయన అకాల మరణంతో కూడా గ్రామంలో అతని భార్య ఎస్.సరళమ్మ కాంగ్రెస్‌కి మరికల్ మండలంలోని విశేష సేవలు అందించి అకాల మరణం పొందారు. ఎస్.రాములు, ఎస్.సరళ దంపతుల కుమారుడైన సురిటి హరితేజ మరికల్ గ్రామ సర్పంచి బరిలో నిలిచేందుకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున తలపడుతున్నట్లు మరికల్ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ గుర్తింపు లేని వారికి మరికల్ గ్రామ సర్పంచి స్థానానికి కేటాయిస్తే ఓటమిపాలవుతారని చర్చించు కుంటున్నారు. కాంగ్రెస్ నాయకుడు ఎస్.రాములు కుటుంబానికి చెందిన కుమారుడైన సురిటి హరితేజకు కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచి స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టా నాన్ని ఇప్పటికే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు మరికల్ గ్రామంలో ప్రజలు చర్చించు కుంటున్నారు. సురిటి హరితేజ తండ్రి ఎస్.రాములు కాంగ్రెస్‌కి ఎనలేని సేవలు చేసి, గ్రామ అభివృద్ధి

> మరికల్ గ్రామ సర్పంచి బరిలో గ్రామానికి చెందిన సురిటి హరితేజ ముదిరాజ్ పేరు కూడా అందరి నోట ప్రధానంగా వినిపిస్తున్నట్లు సమాచారం.

కోసం ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితిలో కూడా ఎస్.రాములు ఆయన భార్య సరళమ్మ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారు. ప్రస్తుతం రాబోయే సర్పంచి ఎన్నికల్లో ఎస్.రాములు కుటుంబానికి చెందిన ఆయన కుమారుడైన సురిటి హరితేజకు మద్దతునిచ్చి మరికల్ గ్రామ సర్పంచిగా గెలిపించవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. మరికల్ గ్రామంలో సురిటి హరితేజ పలు సేవా కార్యక్రమాలను నిర్వహి స్తున్నారు. మరికల్ గ్రామ ప్రజలు కూడా సురిటి హరితేజ నే కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచి అభ్యర్థిగా నిలబడి భారీ మెజారిటీతో గెలిపిం చేందుకు ముందుకు రావాలని మరికల్ ప్రజలు చర్చించుకుంటున్నారు.

నూతన అధ్యక్షునికి ఘన సన్మానం..

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండల అఖిల భారత యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా నియమితులైన రాంరెడ్డి పల్లి శ్రీనివాస్ యాదవ్ ను జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి పూలమాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలసాని అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. మండల అధ్యక్షుడగా నూతనంగా నియమితులైన శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలే చంద్రయ్య, బంగారయ్య, అఖిల్, మహేష్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పండుగ పూట విషాదం...

- మంతటి గ్రామంలో పండుగ పూట విషాదం
- పత్తి తీయుటకు వెళ్తున్న 13 మంది మహిళా కూలీలు
- కూలీల ట్రాలీ అదుపుతప్పి కేఎల్ఐ కాలువలోకి పల్టీ
- ఒకరు మృతి,12 మందికి గాయాలు
- మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామన్న ఎమ్మెల్యే
- కూలీలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- అతివేగమే కారణం అంటున్న కూలీలు, స్థానికులు



నవతెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ మండలం మంతటి గ్రామంలో పండుగ పూట విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే.. కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న కేఎల్ఐ కాలువలోకి మంతటి గ్రామం నుండి వెళ్తున్న పత్తి కూలీల మహీంద్రా ట్రాలీ వాహనం(టీఎస్ 31 టిఏ 7705) అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో వాహనంలో ప్రయాణిస్తున్న 13 మంది కూలీలలో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ భార్య ఐన మరో మహిళకు తీవ్ర గాయాలు కాగా, ఇతరులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ మండల లోని జ్ఞాన సరస్వతి దేవాలయం సమీపంలో ఆదివారం చోటుచేసుకున్నది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, మంతటి గ్రామానికి చెందిన 13 మంది మహిళా కూలీలు ట్రాలీ వాహనంలో కెఎల్ఐ కాలువకు సమీపంలోని వ్యవసాయ పొలంలో పత్తి తీయడానికి వెళ్తున్నారు. మంతటి గ్రామం నుండి నాగర్ కర్నూల్ పోయే ప్రధాన రహదారిలో, కేఎల్ఐ కాలువ పక్కనే ఉన్న బాట వెంబడి పొలంలోకి వెళ్లాల్సి ఉంది. వేగంగా వెళుతున్న వాహనాన్ని డ్రైవర్ పొలం వైపు తిప్పే క్రమంలో అదుపుతప్పి కాలువలోకి పల్టీలు కొట్టింది. వాహనంలో ప్రయాణిస్తున్న వారిలో ఫాతిమా బేగం (40) అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు వెంటనే 108 కు సమాచారం ఇవ్వగా, సిబ్బంది వచ్చి గాయపడ్డ వారిని వెంటనే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి వెంటనే ప్రధాన ఆసుపత్రికి చేరుకొని సంఘటన వివరాలను తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న కూలీలను పరామర్శించారు.

ఘనంగా విజయదశమి

నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో మరికల్ యువక మండలి అధ్యక్షులు రవి కిరణ్, రాఘవేందర్ , కార్యదర్శి కుసూరు రవి, ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మరికల్ పట్టణ వీధుల గుండా కాషాయపు జెండాలతో ఊరేగింపు నిర్వహించారు. శనివారం సాయంకాలం 5:30 గంట లకు ఆంజనేయ ఆలయం వద్ద వేద పండితులు శ్రీనివాస్ శర్మ, సుందరయ్య శర్మ ప్రభు శర్మ, వసంత్ శర్మ బ్రాహ్మణులతో పూజలు నిర్వహించి కాషాయపు జెండాలతో పడమర దిశ, బయలుదేరారు. జమ్మి చెట్టుకు గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ దగ్గర రావణ దహనం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, యువక మండలి అధ్యక్షులు రవి కిరణ్, చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కిరణ్ మాట్లాడారు. గ్రామస్తులు, వ్యాపారస్తులు, అఖిలపక్ష నాయకులు సహకరించినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, అడ్వకేట్ అయ్యప్ప, యువక మండలి కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు,కోఆప్షన్‌మెంబర్స్,ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా భూమిని ఆన్‌లైన్ చేసుకొన్న.. వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్,
- ఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షులు బల్గేర సునంద్



నవతెలంగాణ - ధరూర్

అక్రమంగా భూమిని ఆన్‌లైన్‌లో పట్టా చేసుకొని ఆరేళ్లుగా రైతుబంధు డబ్బులు స్వాహా చేసిన వారిపై తగు చర్యలుతీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్, ఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షులు బల్గేర సునంద్ డిమాండ్ చేశారు. ఆదివారం కేటీదొడ్డి మండలం నందిన్నె గ్రామానికి వెళ్లి బాధితుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామంలో ఓ దళిత నిరుపేద కుటుంబానికి చెందిన 3 ఎకరాల భూమిని అక్రమంగా ఆన్లైన్ చేసుకోవడం సరైందికాదని అన్నారు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ఆంజనేయులు, హరుజునప్ప, గోకరిలాకు సంబంధించి గ్రామ శివారులోని 122/ఈ సర్వే నెంబర్‌కు సంబంధించి వారి మూడెకరాల భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటమ్మ భర్త వెంకటేష్ అప్పటి కేటీ దొడ్డి మండల తహసీల్దార్ మల్లి కార్జున రెడ్డితో 2018 లో అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నట్లు తెలిపారు. దీనికి తోడు ఆరు సంవత్సరాల నుంచి రైతుబంధు నిధులు తీసుకొని తమకు తీవ్ర అన్యాయం చేశాడని బాధితులు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్‌కి సమాచారం అందించారన్నారు. భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేసిన తహసీల్దార్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.వెంటనే ఆ భూమిని బాధితులకు తిరిగి ఆన్‌లైన్ చేయాలని అన్నారు. మండలంలో, గద్వాల నియోజకవర్గంలో నిరుపేద దళితులకు ఉండే ఏకరో రెండెకరాల్లో భూములను కబ్జాలు చేస్తూ ఆర్థికంగా నష్టపరుస్తూ, దళితుల మీదా దాడులు చేస్తూ వారు రాజకీయంగా, సామాజికంగా ,ఆర్థికంగా ఎదగనివ్వకుండా అగ్రవర్ణాలు వివక్ష చూయిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్రిమినల్ పనులు చేస్తూ పేద వర్గాలకు అన్యాయం చేస్తున్నారన్నారు. దళితులకు అన్యాయం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఆంజనేయులు, హారుజనప్ప ,గోకరి, సురేష్ గ్రామ అంబేద్కర్ సంఘం యువత తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని బహర్ పేట వీధిలో తఖి బాబా దర్గా ఉర్సు జరుగు తున్నందున దర్గా వద్ద నిర్వహించే బందోబస్తు ఏర్పాట్లను ఆదివారం ఎస్సై వెంకటేశ్వర్లు పరిశీలించారు. దర్గా వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన బందోబస్తు, ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉర్సును శాంతియుతంగా జరుపుకోవాలని మత పెద్దలకు ఎస్సై సూచించారు.

అన్నదానంకు రూ.10,016ల విరాళం

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని సద్దనోనిపల్లి గ్రామంలో శ్రీకృష్ణ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు శనివారం అమావాస్య సందర్భంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గానికి చెందిన గుర్నాథ్ రెడ్డి రూ.10016లు అన్నదాన కమిటీకి సమర్పించారు.ఈ కార్యక్రమంలో సద్దనోనిపల్లి అన్నదాన కమిటీ సభ్యులు , అమరవాయి గ్రామానికి చెందిన వాసుదేవారెడ్డి కమిటీ సభ్యులకు అందజేశారు.

పాదయాత్రకు ఘన స్వాగతం



నవతెలంగాణ - గట్టు

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న బాపు బాటలో సత్యశోధన పాదయాత్రలో భాగంగా డాక్టర్ విజయకుమార్ పాదయాత్ర గట్టు మండల కేంద్రం కు చేరిన సందర్భం పురస్కరించుకొని గట్టు మాజీ సర్పంచ్ యు.ధనలక్ష్మి కృష్ణమూర్తి విజయ్ కుమార్ కి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షులు గున్నా రాజేందర్ రెడ్డి కి ప్రధాన కార్యదర్శి యనాల ప్రభాకర్ రెడ్డి కి పూల మాల శాలువాలతో ఘన సన్మానం చేసి స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల ఉద్యోగాలు సాధించిన టీచర్, పోలీస్, గురుకుల అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప, రిటైర్డ్ ఎం ఈ ఓ యు. సత్యనారాయణ పబ్లిక్ ప్రాసక్యూటర్ యు. యుగంధర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యు. ఎన్ టి ఎస్ ఎఫ్ అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ,రాజు సాగర్, రమేష్, నర్సింహులు గౌడ్, శ్రీధర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కల్లు ధర తగ్గించాలి

నవతెలంగాణ - అలంపూర్

కల్లు ధరలు తగ్గించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జీ రాజు, రేపల్లె దేవదాసు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలం పూర్ మండలంలో ఈత కల్లు, తాటికల్లు అమ్మడం లేదని కల్తీ కల్లు తయారు చేసి అమ్ముతున్నారని, కల్లు అమ్మడానికి ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో విచ్చలవిడిగా కల్తీ కల్లు తయారు చేసి అమ్ముతున్నా ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అనుమతులు లేకుండా కల్లు అమ్ముతున్న వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోని, వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఒక్క సీసా కల్లు రూ. 25లకు అమ్ముతున్నారని, విచ్చలవిడిగా ధరలు పెంచి అమాయక ప్రజలను మోసం చేస్తున్న, అధికారులు పట్టించుకో వడంలేదని, పెంచిన కల్లు ధరలను తక్షణమే తగ్గించాలని, లేనిచో ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. స్వచ్ఛమైన తాటి , ఈత కల్లును మాత్రమే అమ్మాలని కోరారు.

సమాచార హక్కు చట్టం వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

- సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్



నవతెలంగాణ - ధన్వాడ

ధన్వాడ మండల కేంద్రంలో అక్టోబర్ 12, 2005న అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం వారోత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఆధ్వ ర్యంలో కేకుకట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ ప్రకాష్, జడల బాలరాజు, శ్రీని వాస్ నాయుడు, మోగులప్ప, అభిలాష్, జలీల్ పాషా, బాలచందర్, రాఘవేంద్ర నాయుడు, కుర్వ నవీన్ , సంద కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు గాలికి..!

- అధికారుల ఆదేశాలు బేఖాతర్
- మాసం విక్రయాల్లో నాణ్యత పాటించని విక్రయదారులు
- నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలని మాంసంప్రియుల వేడుకోలు







నవతెలంగాణ - నారాయణపేట

ఫ్రిడ్జ్ లో పెట్టిన మాంసం విక్రయాలు

జిల్లా కేంద్రంలో మాంసం విక్రయదారులు నిబంధనలు గాలికి వదిలేసి.. తాము ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మాంసం విక్రయదారులు వ్యవహరిస్తున్నారు. ప్రజలను మభ్యపెట్టి మాంసాన్ని విక్రయించి సొమ్ము చేసు కుంటున్నారు. మున్సిపల్ అధికారుల ఆదేశాలు బేఖాతర్ చేస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మాసం కొను గోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు మున్సిపల్ అధికారులకు చేతివాటం అందిస్తున్నట్లు ఊహ గానాలు ఆ నోటా ఈ నోట చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తు తం గొర్రెలు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో గొర్రెల పెంప కం దారులు నష్ట పోతున్నారు. మాంసం విక్రయ దారులు గొర్రెల యజమానుల దగ్గరకు వెళ్లి చనిపోయే గొర్రెలను రు. 200 నుంచి 500 వరకు కొనుగోలు చేసి అక్కడనే పొలాల దగ్గర గొర్రెలను కోసి రాత్రి వేళలో ఇళ్లకు తెచ్చి ఇంటి దగ్గరనే ఫ్రిడ్జ్‌లో దాచిపెట్టి ఉదయాన్నే మార్కెట్లో విక్రయిస్తున్నట్లు సమాచారం. మాంసం విక్రయించడానికి విధించిన నిబం ధనలు గాలికి వదిలేసి తాము అమ్మిన మాం సాన్నే కొనాలనే రీతిలో మాంసం విక్రయదారులు వ్యవహ రిస్తున్నారు. గొర్రెలను వధించే ముందు డాక్టర్ పరీక్షలు నిర్వహి ంచిన తర్వాతనే గొర్రెలను వధించి మాంసం విక్రయించడానికి ముద్రలు వేస్తారు. అట్టి నిబంధనలను గాలికి వదిలేశారు. మున్సిపల్ అధికారులకు చేతివాటాలు అందిం చడంతో మాంసం విక్రయించే మార్కెట్ల వైపు కన్నెత్తి చూడడం లేదన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మాంసం విక్రయించే షాపులలో కాకులు చనిపోయి ఉన్న విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. మాంసం విక్రయశాలలో ఎటు మూల చూసిన దుర్గంధం వెదజల్లుతోంది. ఫ్రిడ్జ్‌లో దాచి పెట్టి విక్రయించిన మాంసాన్ని కొనుగోలు చేసి భోజనం చేసిన తర్వాత అనారోగ్యాల పాలవుతున్న పరిస్థితి లేక పోలేదు. డబ్బులు పెట్టి ప్రజలు రోగాలనుకొని తెచ్చు కుం టున్న పరిస్థితి దాపురించిందని కొనుగోలుదారులు పేర్కొం టున్నారు. గత వారంలో కిందిగేరిలో కూడా ఇలాంటి మాంసాన్ని విక్రయిస్తున్న వారికి శానిటరీ ఇన్స్పెక్టర్ వచ్చి నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలని హెచ్చరికలు జారీ చేసిన కూడా కిందికేరిలో అధికారుల ఆదేశాలు తుం గలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మాంసం విక్రయ దారులకు కొనుగోలుదారులు ఇదేందని ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో మున్సిపల్ అధికారులకు చేతివాటం చెల్లిస్తున్నాం.. మేము ఇచ్చిన వాటికి వసూలు చేయాలి కదా అని అంటున్నారు.

ఇష్టానుసారంగా మాంసం ధరలు పెంచి పేదలను దోచుకుంటున్నారని కొనుగోలు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాణ్యమైన గొర్రెల మాంసాన్ని విక్రయిస్తున్నామని అంటున్నారే తప్పా అది కేవలం మాటలకే పరిమితమైంది. మంచి గొర్రెల మాంసం విక్రయిస్తే డాక్టర్ల పరీక్షలుఎందుకు చేయించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. ఆదివారం నాణ్యతలేని మాం సాన్ని విక్రయిస్తున్న విషయాన్ని మాంసాహారులు గమనించి మున్సిపల్ అధికా రులకు సమాచారం ఇవ్వడంతో ఆలస్యంగా మున్సిపల్ అధికారులు స్పందించి నాణ్యతలేని మాంసాన్ని తీసు కువెళ్లారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి గొర్రె లను వధించే ముందు డాక్టర్ల పరీక్షలు చేసిన తర్వాతనే మా ంసం విక్రయించాలని కొనుగోలు దారులు కోరుతున్నారు. లేనిచో మొత్తానికే నారాయణ పేటలో మాంసం విక్రయించడాన్ని మూసివేయాలని కోరుతున్నారు.

ఇందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు డబ్బులు తీసు కుంటున్నారని వార్తలు వినిపిస్తున్నాయి అని మున్సి పల్ కమిషనర్‌ను వివరణ కోరగా అందుకు కమిషనర్ స్పందించి అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు. చెప్పిన వారి వివరాలు ఇస్తే వారిపై చర్యలు తీసుకుం టామన్నారు. నాణ్యమైన మాంసాన్నె విక్రయి ంచాలని చెప్పామని కమిషనర్ తెలిపారు. నాణ్యత లేని మాంసం విక్రయించిన వారి లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు.

కఠోర శ్రమతోనే విజయం సాధ్యం

- టీఎస్ యూటీఎఫ్ , సీపీఐ(ఎం)



నవతెలంగాణ - నారాయణపేట

విజయం వెనకాల ఎంతో కఠోర శ్రమ ఉండడంతోనే అది సాధ్యమవుతుందని టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు వీ.భాస్కర్, వరంగల్ చంద్రశేఖర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ.బాల్ రామ్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ - టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు సాధించిన అభ్యర్థులకు కోటకొండ గ్రామంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా వారు హాజరై ప్రసం గించారు. విజయం వెనకాల ఎంతో కఠోర శ్రమ ఉండడం వాళ్లకే అది సాధ్యమవుతుందని అన్నారు. చదువు మనిషిని జ్ఞాన వంతున్ని చేస్తుందని అ న్నారు. తల్లిదండ్రులకు గ్రామానికి తన పుట్టిన నేలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం గొప్ప విషయమని అన్నారు. ఉపాధ్యాయ, పోలీస్ కానిస్టేబుల్ ,ఆర్మీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తదితర ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శాలువా కప్పి స్వీట్లు తిని పించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు సాధించినవారిని సమాజంలో ఆదర్శంగా తీసుకొని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఇష్టంతో చదవాలని విశ్రాంత ఉపాధ్యాయులు యంగల్ మార్కండేయులు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గుండెగారి నరేష్ అన్నారు. వివిధ ఉద్యోగుల సాధించిన అభ్యర్థులు అనిత, శీలం మోహన్, రాఘవులు, చంద్రశేఖర్ రెడ్డి, ఎం. భాస్కర్, శ్రీకాంత్, బి. శ్రీధర్, అజయ్, అభిలాష్ గౌడ్ ఎం. ఆంజనేయులు లను ఎస్ఎఫ్ఐ, టీఎస్ యూటీఎఫ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు అభినందించారు. ఈ సభకు ఎస్ఎఫ్ఐ నాయకులు యాదగిరి అధ్యక్షత వహించగా సీపీఎం నాయకులు అంగడెల్లి బాలకృష్ణ, సీత, సుదర్శన్ బాయి గుంతల కాశప్ప , ఎస్ఎఫ్ఐ నాయకులు భాను తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఐద్వ జిల్లా కార్యదర్శి ఏ నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దళిత మహిళపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఐద్వ జిల్లా కార్యదర్శి ఏ నర్మద ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా మానపాడు మండలం చిన్న పోతులపాడు గ్రామంలో గత కొంత కాలంగా బజ్జీల వ్యాపారం చేసుకుని జీవనం కొనసాగిస్తున్న దళిత మహిళ ప్రశాంతమ్మపై అదే గ్రామానికి చెందిన యుగంధర్, సత్తి, అరుణమ్మలు కలిసి దాడి చేశారని, మహిళా అని చూడకుండగా అకారణంగా ఆమెపై అసభ్య పదజాలంతో దూషి ంచడంతో పాటు సలసల కాగే నూనెను చల్లడంతో ఆమెకు గాయాలై ఆసుపత్రిలో ప్రాణపాయ స్థితిలో ఉన్నారు. ఈ ఘట నకు బాధ్యులైన వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసు కోవాలని ఐద్వా ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. గ ద్వాల జిల్లాలో మహిళలపై దాడులు, లైంగిక వేధిం పులు, హత్యలు అత్యాచారాలు జర గకుండా నివా రించవలసిన బాధ్యత అధికార యంత్రాంగం పైన ఉన్నదని, ఆ దిశగా ప్రయత్నం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి..

అలంపూర్ : దళిత మహిళ ప్రశాంతమ్మ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దళిత ప్రశాంతమ్మను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ప్రతినిధి బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10న జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని చిన్న పోతులపాడు గ్రామంలో బజ్జీల బండి పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్న దళిత మహిళ ప్రశాంతమ్మ పై అదే గ్రామానికి చెందిన చాకలి యుగంధర్, చాకలి చంద్ర, చాకలి సత్తి, చాకలి అరుణమ్మ లు సలసల కాగుతున్న మంచి నూనె ఆమె ఒంటిపై పోసి తీవ్ర ంగా గాయ పరిచినట్లు ఆరోపించారు. ఆమె ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని, సంఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్న నిందితులను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు తోపాటు హత్య నేరం కింద కేసు నమోదు చేయాలని కోరారు. దళిత ప్రశా ంతమ్మ కుటుంబాన్ని జిల్లా ఎస్పీ, డీఎస్పీ పరామర్శించాలని కోరారు. నిందితులకు స్టేషన్ బెల్ ఇవ్వకుండా కఠినంగా శిక్షించాలన్నారు. అలంపూర్ ఎస్సీ నియో జకవర్గంలో దళితుల మీద దాడులు జరుగుతున్న నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు దళితుడు అయి ఉండి కూడా దళితుల మీద జరుగుతున్న దాడులపై నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ మధ్య కాలంలో ఎర్రవల్లి మండలం శాసనూరు గ్రామంలో దళిత సంజ నను అత్యంత దారుణంగా హత్య చేస్తే నిర్దోషులను ఇప్పటివరకు గుర్తించలేదని, పల్లెపాడు గ్రామంలో దళితుల మీద దాడులు చేస్తే కేసులు నమోదు చేసే పరిస్థితి లేదని, ఇప్పుడు చిన్న పోతులపాడు గ్రామంలో దళిత ప్రశాంతమ్మపై హత్యాయత్నం జరిగిన నియోజకవర్గంలో దళిత ప్రజా ప్రతినిధులైన ప్రస్తుత ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట రామిరెడ్డి పట్టించుకోవడంలేదన్నారు. దళిత మహిళ ప్రశాం తమ్మ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిం చాలని, ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేయా లని, ఆమె కుటుం బాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళిత, సామాజిక ప్రజాసంఘాలను కలుపు కొని ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. అనం తరం మహిళపై వేడి నూనె పోసి గాయపరిచిన నిందితులను రిమాండ్ కు తరలించాలని కోరుతూ మానవపాడు పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు. పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి రాజు, రేపల్లె దేవదాసు, కేవీ పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరంజ్యోతి, జీకే ఈ దన్న, రమేష్, మండల కమిటీ సభ్యులు మధు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పులిమామిడి గ్రామంలో స్నేహితుని కుటుంబానికి అండగా మిత్రులు నిలిచారు. వివ రాల్లోకి వెళ్తే పులిమామిడి గ్రామానికి చెందిన అనురాధ భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఈ విషయం తెలుసుకున్న తోటి 2006 ఎస్ ఎస్ సీ సంవత్సరానికి చెందిన అనురాధ క్లాస్ మెంట్స్ ,స్నేహితులు ఆదివారం అనురాధ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. దీంతో గ్రామస్తులు ఆమె స్నేహితులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 2006 ఎస్ ఎస్ సీ బ్యాచ్ పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు డీఆర్ శ్రీధర్



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు డీఆర్ శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత ఆశీస్సులతో ప్రతి కుటు ంబం సిరి సంపదలతో, ఆయు రారోగ్యాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకొనే పండుగ విజయదశమి అని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన రైతులు, యువత, వ్యాపారులు, మహిళలు ఇతర అన్నివర్గాల వారు బాగుండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- నాయకులు శ్రీధర్ రెడ్డి



నవ తెలంగాణ - ఇటిక్యాల

క్రీడలపై యువత ఆసక్తి కనబర్చాలని నాయకులు శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన వైకేబీపీఎల్ 10 క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో శివాజీ వారియర్స్, ఏకే జాగ్వర్స్ టీమ్ లు తలపడగ శివాజీ వారియర్స్ జట్టు విజయం సాధించింది. ఏకే జాగ్వార్స్ టీమ్ రన్నర్ నిలిచింది. ఇరుజట్లకు షీల్డ్ అందించి, విజయాన్ని సాధించిన శివాజీ వారియర్స్‌కు కప్పు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - ధరూర్



గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని బూరెడ్డి పల్లి గ్రామంలో సవారమ్మ దేవాలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో సంద ర్భంగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమో హన్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దంపతులకు శాలు వాలతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డారు. ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గంగమ్మ ఒడికి.. దుర్గమాత



నవ తెలంగాణ - నారాయణపేట

నవరాత్రుల సందర్భంగా జిల్లా కేంద్రంలోని బహార్ పేట వీధిలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు రోజు వీధి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం దుర్గామాత నిమజ్జనానికి వీధి ప్రజలు ప్రత్యేకంగా నూతన వస్త్రాలను ధరించి దుర్గామాత శోభాయాత్ర నిర్వహి ంచారు. కోలాటాలతో, బొడ్డెమ్మలతో ఆనందోత్సవాల మధ్య పుర వీధుల గుండా దుర్గామాతను ఊరేగించారు. అనంతరం పట్టణ శివారులో ని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద దుర్గామాతకు పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో వీధిప్రజలు, మహిళలు, చిన్నారులు , భక్తులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలి : ఏఐపీకేఎస్



నవతెలంగాణ - నారాయణపేట

స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేయాలని అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) మద్దూర్ మండల కమిటీ సమావేశం ఖాజీపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి, సహాయక కార్యదర్శి కొండ నరసింహులు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరలు పెట్టుబడిపై 50 శాతం (C2+50) కలిపి ధర నిర్ణయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రస్తుతం గత సంవత్సరం వరి కామన్ రేటు రూ.2,183లు ఉంటే ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో రూ.117 రూ.లు పెంచి రూ.2,300ల ధర నిర్ణయించడం జరిగిందని, ఈ రకంగా అన్ని పంటలకు వందల రూపాయలలో మాత్రమే ధర పెంచి రైతు పక్షపాతినని చంకలు గుద్దుకుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు అమలు గాని వాగ్దానాలు చేశారన్నారు. పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ మద్దతు ధరతో పాటు రూ.500లు బోనస్ ఇస్తామని ప్రకటించారని, వరి సన్న రకాలకు మాత్రమే బోనస్ రూ.500లు చెల్లిస్తామనడం సరైందికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతి రైతు సంఘం మండల కార్యదర్శి కొండన్న, కార్యవర్గ సభ్యులు కిష్టప్ప, మొగులప్ప, మల్లేష్, వెంకటప్ప ,మాణిక్యప్ప, భీమప్ప తదితరులు పాల్గొన్నారు.